గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

- ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెద్దమందడి, ఫిబ్రవరి 9 : ఆరుగ్యారంటీలు సహా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి రూ.18.71 కోట్ల నిధులతో బీటీ, సీసీ రోడ్లు, డ్రైయినేజీలు సహా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, రోడ్డు రవాణా సౌకర్యాలను మెరుగపర్చడం ద్వారా జీవన ప్రమాణాలు సుస్థిరమవుతాయన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి వీరాయపల్లి గ్రామంలో మాట్లాడుతూ.. వచ్చే డిసెంబర్ చివరికల్లా ఒక్క పెండింగ్ పనులు లేకుండా అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇండ్లు లేని ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా పెద్దమందడి మండలంలోని చిలకటోనిపల్లి గ్రామంలో రూ.9.5లక్షల వ్యయంతో సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, వెల్టూర్ గ్రామంలోని రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైయినేజీ పనులకు, గట్టఖానాపూర్‌లో రూ.3.20కోట్ల వ్యయంతో నిర్మించనున్న అల్వాల్, మంగంపల్లి బీటీరోడ్డు, రూ.10లక్షల వ్యయంతో డ్రైయిన్ నిర్మాణ పనులకు, రూ.4.50కోట్ల అంచనా వ్యయంతో అమ్మపల్లి నుంచి పెద్దమందడి వయా సోలార్ ప్లాంట్ వరకు వేయనున్న బీటీ రోడ్డు పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బీటీ, డ్రైనైజీలకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రమణ్యం, తాసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో సద్గుణ, సింగిల్‌విండో డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డీఈ లక్ష్మీనారాయణ, ఏఈలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో ఉండడమే సంతృప్తినిస్తుంది

వాకిటిశ్రీధర్‌ను సన్మానిస్తున్న ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 9 : నిత్యం ప్రజాసేవలో ఉండడమే తనకు ఆత్మ సంతృప్తిని కలిగిస్తుందని మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. ఆదివారం ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పదవీకాలం ముగిసిన మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరి సహకారంతో నాలుగు పర్యాయాలుగా కౌన్సిలర్‌గా ఎన్నికై పట్టణ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని తనకు రాజకీయ మొదటి మెట్టువేసిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రుణపడి ఉంటానన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ తమపట్ల ఎంతో అప్యాయతతో ఉన్నారని, సంఘం అభివృద్ధికి అన్నివిధాలుగా సహకరించారని, ఆయన ఇంకా ఉన్నత పదవులు చేపట్టి పట్టణ ప్రజలకు సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు రాంచందర్‌రెడ్డి, కార్యదర్శి అంజయ్య, ఉపేంద్ర, సత్యనారాయణగౌడ్, రాఘవేందర్‌రెడ్డి, రాఘవరెడ్డి, సహాదేవ్‌గౌడ్, సత్యారెడ్డి ఉన్నారు.

పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పీఆర్టీయూ టీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఆ సంఘం నేతలు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 9 : పీఆర్టీయూ తెలంగాణ సంఘం 59వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పీఆర్టీయూ జెండాను జిల్లా అధ్యక్షుడు బొద్దారెడ్డి, ప్రధాన కార్యదర్శి సూర చంద్రశేఖర్‌లు ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా సంఘ వ్యవస్థాపకులైన దివంగత తామల యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘం ఉపాధ్యాయుల కోసం సాధించిపెట్టిన జీవోలను, సంఘం అభివృద్ధిని వివరించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు శేఖర్, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డి, శివారెడ్డిలను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో శివకుమార్ తదితరులు ఉన్నారు.

వరల్డ్‌బుక్‌ఆఫ్ రికార్డులో యోగా నిర్వాహకుడు

ధ్రువపత్రాలు, మెడల్స్ అందుకుంటున్న వనపర్తి యోగా విద్యార్థులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 9 : శత సహస్ర సూర్య నమస్కార పోటీల్లో వనపర్తి జిల్లాకు చెందిన స్పోర్ట్స్ అసోసియేషన్‌కు చెందిన విద్యార్థులు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డును సాధించారు. సిద్దిపేట జిల్లాలో శత సహస్ర సూర్య నమస్కార ప్రదర్శన రాష్ట్రస్థాయిలో నిర్వహించగా వనపర్తికి చెందిన విద్యార్థులు సాయిలిఖిత్ 3లక్షల86, గిరిధర్ 3లక్షల12, సిద్విలాస్ 2లక్షల12, రోహన్ 2లక్షలు, సుగుణ 1లక్ష16 సార్లు సూర్య నమస్కారాలు చేసి వరల్డ్ రికార్డులో పేర్లు సంపాదించుకున్నారు. వీరికి తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాంరెడ్డి, వ్యాస మహర్షి సంధ్య చేతులమీదుగా ధ్రువపత్రాలు, మెడల్స్ పొందారు.

అఖిలపక్ష కమిటీ సమావేశానికి తరలిరండి

అయిజ, ఫిబ్రవరి 9 : జిల్లాలో కొత్త మండలాల సాధనకై ఏర్పాటు చేసిన అఖిలపక్ష కమిటీ సమావేశానికి తరలిరావాలని గద్వాల జిల్లా అఖిలపక్ష కమిటీ నాయకులు పిలుపునిచ్చారు.

ఆదివారం మండలంలోని మేడికొండ గ్రామంలో గ్రామస్తులతో అఖిలపక్ష కమిటీ నాయకులు సమావేశం నిర్వహించారు. ప్రతిపాదిత మేడికొండను మండలంగా ఏర్పాటు చేయాలని సమావేశంలో చర్చించి, ప్రభుత్వం ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తామని, అందుకు గ్రామ ప్రజలుప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి మండల ఏర్పాటు ఆవశ్యకతను వివరించాలని అఖిపలక్ష కమిటీ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు కోరారు.

కార్యక్రమంలో అఖిపలక్ష కమిటీ నాయకులు పాల్గొన్నారు.

అసంపూర్తి బ్రిడ్జి పనులు పూర్తి చేసేందుకు చర్యలు

- కుటకనూర్‌లో బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే విజయుడు

కుటుకనూర్ సమీపంలో అసంపూర్తి బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అయిజ, ఫిబ్రవరి 9 : కుటుకనూర్, రాజాపురం గ్రామాల మధ్యలో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఆదివారం కుటుకనూర్‌కు వెళ్లిన ఎమ్మెల్యే అలంపూర్ బీఆర్ఎస్ సీనియర్ నేత, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు కోరిక మేరకు ఎమ్మెల్యే బ్రిడ్జిని స్వయంగా పరిశీలించారు. గత కొన్నేళ్లుగా బ్రిడ్జి నిర్మాణం పూర్తికాక పోవడంతో రెండు గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని, బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల నాయకులు ఎమ్మెల్యేను కోరారు. బ్రిడ్జినిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, పాల్గొన్నారు.

అనారోగ్యంతో మున్సిపల్ మేనేజర్ మృతి

అలంపూర్,ఫిబ్రవరి 9 : అలంపూరు మున్సిపల్‌లో విధులు నిర్వహించే మేనేజర్ జయప్రసాద్ కల్వకుర్తిలో అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినట్లు మున్సిపల్ అకౌంటెంట్ రామాంజనేయులు తెలిపారు. ఆయన మృతికి మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ వెంకట్రాముడు, సిబ్బంది ఈశ్వరయ్య, తిరుపాల్, వెంకటేశ్వర్లు సానుభూతి వ్యక్తం చేశారు.

క్షయవ్యాధిపై అవగాహన

పాన్‌గల్, ఫిబ్రవరి 9 : గ్రామాల్లో క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన వైద్యం అందిస్తామని మండల వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో క్షయవ్యాధిగ్రస్తులకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షయ, నిమోనియా, సైన్ప్లూ, బ్రాంకైటిస్ తదితర శ్వాసకోశవ్యాధులపై ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. 30ఏండ్లు నిండిన వారందరూ మధుమేహ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ వైద్యులు శ్రీకాంత్, శశాంక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 9 : అక్రమంగా తరలిస్తున్న ఇసుకట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు కేటిదొడ్డి మండల ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్సై కథనం మేరకు కేటీదొడ్డికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ వెంకటేశ్ అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకొని ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్‌ను సీజ్‌చేసి డ్రైవర్ ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆర్డీఎస్‌కాల్వలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అయిజ, ఫిబ్రవరి 9 : మండలంలోని ఉప్పల గ్రామ సమీపంలోని ఆర్డీఎస్ ప్రధానకాల్వలో 45నుంచి 50 ఏండ్ల వయసు కలిగిన గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఎస్సై శ్రీనివాసరావు కథనం మేరకు.. ఆర్డీఎస్ ప్రధానకాల్వలో ఆదివారం గుర్తు తెలియని మగ మృతదేహం కనిపించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్సై ఉప్పల గ్రామ సమీపంలోని ఆర్డీఎస్ కాల్వలోని శవాన్ని బయటకు తీయించారు. అక్కడికే డాక్టర్లను పిలిచించి శవ పంచనామా నిర్వహించి, శవం కుల్లిపోయిన దశలో ఉండటంతో గ్రామస్తుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గుర్తు తెలిసిన వ్యక్తులు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తికి తీవ్రగాయాలు

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చిన్న

గోపాల్‌పేట, ఫిబ్రవరి 9 : గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డ ఘటన మండలంలోని తాడిపర్తి సమీపంలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.. వనపర్తి పట్టణం కుమ్మరిగేరి కాలనీకి చెందిన బొడ్డుపల్లి చిన్న ఆదివారం సాయంత్రం బైకుపై గోపాల్‌పేట నుంచి వనపర్తి వెళ్తుండగా , వనపర్తి నుంచి గోపాల్‌పేట వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం తాడిపర్తి సమీపంలోని జమ్మిచెట్టు వద్ద బైకును ఢీ కొంది. ఈ ఘటనలో బైకుపై వెళ్తున్న చిన్న తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్సకోసం అతడిని 108 వాహనంలో వనపర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై సురేశ్‌కుమార్ తెలిపారు.

గందరగోళంగా ప్రభుత్వ పథకాలు

సమావేశంలో మాట్లాడుతున్న స్వాములు

- స్థానిక ఎన్నికల్లో బుద్ధిచెబుతాం
- బీసీలకు అన్యాయం
- మళ్లీమళ్లీ దరఖాస్తులు

వడ్డేపల్లి, ఫిబ్రవరి 9 : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు గందరగోళంగా వున్నాయని ప్రజాపాలన గ్రామసభల్లో పథకాలకు ఎంపికైన వారి పేర్లు చదివారేగాని ఒరిగింది ఏమిలేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు స్వాములు అన్నారు. శాంతినగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయభరోసా, రైతుభరోసా, రుణమాఫీ ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిపథకం అయోమయంగానే వున్నాయన్నారు. గ్రామసభల్లో రేషన్‌కార్డుల జాబితాను చదివారు, పేర్లు చేర్చుకునేవారు దరఖాస్తులు చేసుకోవాలని మండలంలో 504 దరఖాస్తులు స్వీకరించారు. మరోసారి మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అక్కడికి వెళితే ప్రభుత్వం నుంచి ఒకసారి తీసుకొమ్మని, మరలా తీసుకోవద్దని ఆదేశాలొచ్చాయని చెబుతున్నారని తెలిపారు. ఇండ్లస్థలాలు వున్న వారిని 1976, స్థలాలులేని వారు 494 మందిని గుర్తించారు కాని గ్రామానికి కనీసం పది ఇండ్లుకూడా ఇస్తారన్న నమ్మకం లేదని ఎద్దేవా చేశారు. దరఖాస్తులు చేసుకోవడమే కాని పనులు కావడం లేదని ప్రజలు వాపోతున్నారన్నారు. ఎంపీడీవో కూడా సరిగా సమాధానం ఇవ్వలేకపోతున్నాయని వివరించారు. రైతుభరోసా, కల్యాణలక్ష్మి గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడంలేదన్నారు. ముఖ్యంగా బీసీ కులగణన నివేదికల్లో తప్పులున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వారికి బుద్ధిచెబుతారన్నారు.

సమావేశంలో వెంకటేశ్, ఈశ్వర్‌రెడ్డి, బానాల శ్రీను, మద్దిలేటి, రామగోవిందు, బండశ్రీను, పోలికంటి శ్రీను, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన రిలేదీక్షలు

రిలేదీక్షలో పాల్గొని మాట్లాడుతున్న సీపీఎం నాయకులు అజయ్

అమరచింత, ఫిబ్రవరి 9 : పట్టణ శివారులోని దుంపాయికుంటలో గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్న పేదలకు ఇండ్ల స్థలాల హద్దులను మాపడం తో పాటు పట్టాలను అందజేయాలని సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెవాసులు చేపట్టిన రిలేదీక్ష లు రెండోరోజు కొనసాగాయి. ఈ సందర్భంగా గుడిసెవాసులకు మద్దతుగా రిలేదీక్షలో పాల్గొన్న సీపీఎం మండల కార్యదర్శి గో పితో జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్‌కు తెలంగాణ వ్యవసా య కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ పూలమాల వేసి ఆదివారం రిలేదీక్షలను ప్రారంభించి మాట్లాడారు. పేదలకు ఇండ్ల స్థలాలతో పాటు పట్టాలను ఇచ్చి దుంపాయికుంటలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చే శారు. కార్యక్రమంలో పలుపురు గుడిసెవాసులు, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సంపత్ మౌనం ఎందుకో..?

రిలేదీక్ష వద్ద మాట్లాడుతున్న గద్వాల జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

రాజోలి, ఫిబ్రవరి 9 : కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇథనాల్ కంపెనీ ఏర్పాటును రద్దుచేయాలని ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా స్వం దించినప్పటికీ ప్రభుత్వంలో వున్న మాజీఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఎం దుకు మౌనంగా వున్నాడో అర్థం కా వడం లేదని, ఈ ప్రాంతపు ప్రజల సమస్యలు ఆయనకు పట్టవా అని బీ ఆర్ఎస్వీ జోగుళాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కుర్వపల్లయ్య అన్నారు. పెద్దధన్వాడ గ్రా మంలో ఇథనాల్ కంపెనీ రద్దుచేయాలని 18రోజులుగా రిలేనిరాహార దీక్షలు చేస్తున్న వారికి ఆదివారం కుర్వపల్లయ్య మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికే సీఎం రేవంత్‌కు వినతిపత్రం సమర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, కొమ్ము రంగస్వామి, మాధవ్, నరసింహ, రాజు, ఇథనాల్ కంపెనీ పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

వనపర్తి కార్టునిస్ట్‌కు రాష్ట్రస్థాయి నగదుఅవార్డు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 9 : హైదరాబాద్‌లో జీవీఆర్ కల్చర్ ఫౌండేషన్, హస్యనంద మాసపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కార్టునిస్ట్ పోటీల్లో వనపర్తి పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు శేషిరెడ్డి పాల్గొని విజేతగా నిలిచారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో రాష్ట్రస్థాయి కార్టునిస్ట్ నిర్వహించగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యను కీర్తిస్తూ వేసిన కార్టున్‌లు పోటీలలో ఎంపికైనట్లు శేషిరెడ్డి తెలిపారు. ఈ నెల 12న బుధవారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో నిర్వహించే కార్యక్రమంలో నగదు పురస్కారం, జ్ఞాపికను అందుకోనున్నట్లు చెప్పారు. ఈ అవార్డు ప్రధానోత్సవానికి కేవీ రమణామూర్తి హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ బహుమతి రావడం వనపర్తికి గర్వించదగ్గ విషయమని సాహితీ కళావేదిక అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బైరోజు చంద్రశేఖర్, షేక్యానాయక్, విజయ భాస్కర్‌రెడ్డి, బొద్దారెడ్డి, శ్యాంసుందర్‌లు శేషిరెడ్డిని అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

పాన్‌గల్, ఫిబ్రవరి 9 : మండల కేంద్రంలోని గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం 2001-02 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనుభవాలను ఒకరినొకరు గుర్తు తెచ్చుకొని ప్రస్తుత యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువతో కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్లు, పూర్వ విద్యార్థులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దమందడి, ఫిబ్రవరి 9 : మండలంలోని చిన్నమందడి గ్రామంలో వనపర్తి మార్కెట్ కమిటీ వైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, వైస్‌వైర్మన్ రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రోజురోజుకు అంతరించిపోతున్న పశుసంవర్ధక శాఖను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. పశువులకు నట్టల నివారణ మందులు సకాలంలో వేయాలని, రోగాలను ముందస్తుగానే గుర్తించి చికిత్సను అందించాలన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ పశుగణాభివృద్ధి ఆధ్వర్యంలో గుర్తించిన ఆదర్శ రైతులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి సూరి శారదమ్మ, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు , అధికారులు విజయ్‌కుమార్, సురేశ్, ఏవో జగదీశ్‌కుమార్, సిబ్బంది రాజేశ్, కొండన్న, ఇందిరమ్మ, మాధవయ్య, గోపాలమిత్ర సంఘం నాయకులు రాఘవేందర్‌రెడ్డి, నరసింహా, రవికుమార్, సూపర్‌వైజర్ జయసింహా పాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాల పరిశీలన

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో గోపాల్‌రావు

పాన్‌గల్, ఫిబ్రవరి 9 : మండలంలోని అన్నారం, అన్నారం తండా, కేతేపల్లి గ్రామాల్లోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఎంపీడీవో గోపాల్‌రావు, ఎంఈవో శ్రీనివాసులు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లో తగిన వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామాలవారీగా ఇది వరకే ఓటర్ల జాబితా ప్రకటించామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో రఘురాములు ఉన్నారు.

మండలాల ఏర్పాటుకు సమావేశం

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అఖిలపక్షం నాయకులు

గట్టు, ఫిబ్రవరి 9 : నూతన మండలాల ఏర్పాటుకోసం మండలంలో కదలిక ప్రారంభమైంది. మండలంలో మాచర్ల, మిట్టదొడ్డి స్టేజీ, బోయలగూడంలలో మండలాలను ఏర్పాటు చేయాలని వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్షం, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. మిట్టదొడ్డి స్టేజీ, మాచర్ల, బోయలగూడెంలలో మండలాలను ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాచర్ల, బలిగేరలలో ఆదివారం సమావేశమై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 10వ తేదీ సోమవారం గద్వాలలోని వాల్మీకి భవనంలో మండలాల ఏర్పాటుపై నిర్వహించే సన్నాహక సమావేశానికి హాజరుకావాలని వారు కోరారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

డీఏలను వెంటనే ప్రకటించాలి

మాట్లాడుతున్న అధ్యక్ష, కార్యదర్శులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 9 : ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవిప్రసాద్‌గౌడ్, కృష్ణయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఒక డీఏను ప్రకటించిందని, పెండింగ్‌లో ఉన్న 5డీఏలను, పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని కోరారు. ఇకుబేర్‌లో పేరుకుపోయిన మెడికల్ రీయంబర్స్‌మెంట్, సరెండర్ బిల్లులు, పాస్ట్ ఫైనల్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆనారోగ్య ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జ్యోతి, వెంకటేశ్, కోశాధికారి తిమ్మప్ప, అరుణ, శ్రీనివాస్‌గౌడ్, హమీద్, మురళీ, కృష్ణ, చెన్నకేశవులు పాల్గొన్నారు.

నూతన మండలాల కరపత్రం ఆవిష్కరణ

కరపత్రం ఆవిష్కరిస్తున్న అఖిలపక్ష నాయకులు

మల్దకల్, ఫిబ్రవరి 9 : జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో నూతన మండలాల ఏర్పాటుకు గానూ ఆదివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అయితే మల్దకల్ మండలాన్ని కూడా రెండు మండలాలుగా విభజించాలని కోరుతూ బస్టాండ్ ప్రాంతంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకట్రాములు, సీపీఎం జిల్లా నాయకుడు నరసింహా, ఎల్కూర్ రంగన్న, కార్మిక సంఘాల సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ధన్వాడ, ఫిబ్రవరి 9 : చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సహకార భార తి చేనేత కార్మికుల సంఘం నాయకుడు శ్రీనివాస్ డి మాండ్ చేశారు. మం డల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడుతూ ఈ నెల 13న జిల్లా కేం ద్రంలో నిర్వహించే చేనేత కార్మికుల సమావేశంలో పలు తీర్మానాలను చే యడం జరుగుతుందన్నారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఉదయభాను, సు రేందర్, బాలయ్య, రఘురాములు, నారాయణ, నర్సింహులు, వెంకటేశ్, రాజు, కుర్మన్న పాల్గొన్నారు.